# జై తెలంగాణ

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

### వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు.. ఎటు చూసినా సందడే..

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను అన్ని ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, స్కూళ్లలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వారి త్యాగాలను స్మరించుకున్నారు. అన్ని ప్రాంతాలు జైతెలంగాణ.. జైజైతెలంగాణ నినాదాలతో మార్మోగాయి.

– ఉప్పల్, మల్కాజిగిరి జోన్ బృందం


కాప్రా సర్కిల్ కార్యాలయం ఆవరణలో రాష్ట్ర ఆవిర్భావ ఉత్సవాలు


ఉప్పల్ ఇందిరా గాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న దుబ్బ నర్సింహారెడ్డి, మందుముల పరమేశ్వర్‌రెడ్డి


మల్లాపూర్‌లో తెలంగాణ తల్లి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి


కాప్రా విజయ స్కూల్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు.


అల్వాల్‌లో ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్లు


రామంతాపూర్‌లో సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులను సన్మానిస్తూ..


మల్కాజిగిరి చౌరస్తాలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు


మల్కాజిగిరిలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి


మల్కాజిగిరిలో బీఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు


ఉద్యమకారుడు సంతోష్‌ను సన్మానిస్తున్న మైనంపల్లి


అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో..


బోడుప్పల్ నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట వేడుకల్లో మేయర్ బుచ్చిరెడ్డి


అల్వాల్‌లో ఉద్యమకారులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి


ఉద్యమకారులను సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు


జయశంకర్ పార్కులో ఐలా చైర్మన్ రోషిరెడ్డి, సీఐఏ అధ్యక్షుడు గోవిందరెడ్డి


గాయిత్రినగర్‌లో..


నాచారం బీజేపీ ఆధ్వర్యంలో..


చర్లపల్లిలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి


గౌతంనగర్ చౌరస్తాలో బీజేపీ నేతలు


రవీంద్ర భారతి పాఠశాలలో ప్రిన్సిపల్ లలిత


చర్లపల్లిలో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి


కుషాయిగూడ పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ మహేష్


మల్లాపూర్ టీడీపీ బీసీ సెల్ ఆధ్వర్యంలో..


అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తున్న పీర్జాదిగూడ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్


బోడుప్పల్ హేమానగర్‌లోని ఎస్ఆర్‌డీజీ స్కూల్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు


అమరవీరుల స్థూపం వద్ద విద్యార్థుల రాజకీయ పార్టీ గ్రేటర్ అధ్యక్షుడు సుఖేందర్‌రెడ్డి


అల్వాల్ సర్కిల్ కార్యాలయంలో డీసీ శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది

## ఆలయ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలి


ఆలయ స్లాబ్ నిర్మాణ పూజలో సుదర్శన్‌రెడ్డి

**బోడుప్పల్:** బోడుప్పల్ శ్రీసాయినగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీసీతారామ ఆలయ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని ఘట్‌కేసర్ ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. శ్రీసాయినగర్ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సీతారాముల ఆలయ నిర్మాణం స్లాబ్‌కు రూ.2.70 లక్షల వ్యయంతో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు తుప్పత్ ఆనంద్ తన సొంత నిధులతో వేయించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ప్రజల చిరకాల కోరిక అయిన రామమందిరం నిర్మాణం బీజేపీ హయాంలో జరగడం ఎంతో శుభ పరిణామన్నారు. శ్రీరాముడి అనుగ్రహం వల్లే ఇప్పటి వరకు ఐదు దేవాలయాలకు స్లాబ్ వేయించారన్నారు. కార్యక్రమంలో బీజేపీ అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, నాయకులు రాసాల నర్సింగ్ రావు, జనిగె వెంకటేశ్, అనిల్‌రెడ్డి, సాయి నరేందర్, పురుషోత్తం, విజయకుమార్, బుర్ర శ్రీనివాస్, లోకేష్, శ్రీసాయినగర్ కాలనీ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 7వ డివిజన్‌లో విద్యుత్ సమస్యలు

**బోడుప్పల్:** బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలోని 7వ డివిజన్‌లో తరచూ విద్యుత్ సమస్యలు తలెత్తుతున్నాయని బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్‌రెడ్డి అన్నారు. బోడుప్పల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాత్రి, పగలు తేడా లేకుండా విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని, దీంతో కాలనీల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇదే విషయమై స్థానిక విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదన్నారు. వేలాడుతున్న వైర్లను సరి చేయాలని, ఓవర్ లోడ్ ఉన్న చోట మరో ట్రాన్స్‌ఫార్మర్‌కు లోడ్‌ను బదిలీ చేయాలని కోరారు. విద్యుత్ సమస్యలను పరిష్కరించకపోతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.

## నృత్యం.. మనోహరం..



**ఉప్పల్:** ఉప్పల్ మినీ శిల్పారామంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పేరణి, ఆంధ్రనాట్యం, కూచిపూడి ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వాగ్దేవి ఆర్ట్స్ అకాడమీ గురువులు పవన్, సంధ్య ఆధ్వర్యంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## ఘనంగా సుదర్శన హోమం



**మల్కాజిగిరి:** మౌలాలి డివిజన్ ప్రశాంత్‌నగర్‌లోని మహాలక్ష్మీ అమ్మవారి దేవాలయం 22వ వార్షికోత్సవం ఘనంగా కొనసాగుతోంది. రెండవ రోజు సుదర్శన హోమం, సంతాన గోపాల హోమం, సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. సోమవారం చివరి రోజు పూర్ణాహుతి, శత కలషాభిషేకం, శాంతి కల్యాణోత్సవం, పల్లకీ సేవ, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు జరుగుతాయని దేవాలయ చైర్మన్ బుచ్చిరెడ్డి తెలిపారు.

## ఈటల గెలుపు కోసం పూజలు


ఈటల రాజేందర్‌ను సన్మానిస్తున్న బీజేపీ శ్రేణులు

**అల్వాల్:** మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు కోసం స్థానిక బీజేపీ నాయకులు దండుగుల వెంకటేష్ ఆధ్వర్యంలో అల్వాల్‌లోని ముత్యాలమ్మ ఆలయంలో 108 కొబ్బరికాయలు కొట్టారు. కార్యక్రమానికి ఈటల రాజేందర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఘనంగా సన్మానించారు. బీజేపీ నాయకులు మల్లికార్జున్‌గౌడ్, అజయ్‌రెడ్డి, మాణిక్యరెడ్డి, సుజాతి, పద్మిని తదితరులు ఉన్నారు.

## పెన్సిల్‌పై అమరవీరుల స్థూపం





**మల్లాపూర్:** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం బలిదానాలు చేసిన అమరవీరుల త్యాగాలు స్మరించుకుంటూ అమరవీరుల స్థూపాన్ని పెన్సిల్ పై చెక్కాడు మల్లాపూర్‌కు చెందిన వ్యక్తి. చాణిక్యపురి కాలనీకి చెందిన గొలుసుల దుర్గాప్రసాద్ మైక్రో ఆర్టిస్ట్. పెన్సిల్‌పై ఎన్నో చిత్రాలు చెక్కుతూ ఔరా అనిపిస్తుంటాడు. అయితే జూన్ 2 తెలంగాణ ఆవిర్భావం సందర్భంగా ఆదివారం వేడుకలను పురస్కరించుకుని పెన్సిల్‌పై అమరవీరుల స్థూపం చెక్కి తెలంగాణ అమరవీరుల పట్ల తన గౌరవాన్ని చాటుకున్నాడు.

## మహనీయుడికి మణిహారం



**మల్లాపూర్:** డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సేవలను స్మరించుకుంటూ మహనీయుడికి మణిహారం పేరుతో ఆల్ ఇండియా కాన్ఫడరేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నివాళులర్పిస్తున్నారు. ఇందులో భాగంగానే జూన్ 2న వరుసగా 401 వారం అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో వెంకట్‌ప్రసాద్, కర్రె శంకర్, సుదర్శన్, నరసింహ, రఘువరన్, కుమార్, పూర్ణచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం


భార్గవరెడ్డి(ఫైల్)

**ఉప్పల్:** వైద్యం కోసం ప్రకాశం జిల్లా నుంచి నగరానికి వచ్చిన యువకుడు అదృశ్యమైన ఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. ప్రకాశం జిల్లా రెడ్డిపాలెం గ్రామానికి చెందిన భార్గవరెడ్డి(25) కొంత కాలంగా అనారోగ్యంతో ఉన్నారు. చికిత్స కోసం ఉప్పల్‌లో నివాసముండే బావ ఆదినారాయణ రెడ్డి ఇంటికి గతనెల 25న వచ్చాడు. రెండు రోజుల క్రితం ఆస్పత్రికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆదినారాయణ ఉప్పల్ పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## నేటి నుంచి పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు

**సాక్షి, మేడ్చల్ జిల్లా:** పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షలకు మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా 5,106 మంది విద్యార్థులు హాజరవుతున్నారు. వీరి కోసం జిల్లాలో 23 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు డీఈఓ విజయకుమారి తెలిపారు. పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేలా 23 మంది చీఫ్ సూపరింటెండెంట్‌లతో సహా డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, నాలుగు బృందాల ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను నియమించామన్నారు. సోమవారం నుంచి 13 వరకు పదో తరగతి పరీక్షలు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగుతాయన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్నీ పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని వసతులు ఏర్పాటు చేశామన్నారు.

## అస్వస్థతకు కారణమైన వారిపై కేసు

**ఘట్‌కేసర్:** అస్వస్థతకు కారణమైన ఆహారాన్ని వడ్డించిన అరేబియా మండీ నిర్వాహకులపై ఘట్‌కేసర్ పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ సైదులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాంపల్లిలో నివసించే ఆలేరుకు చెందిన కోలోజు నర్సింహచారి కూతురు మాద్యతి ఉషారాణి, అల్లుడు మహేశ్ నర్సాపూర్‌లో ఉంటున్నారు. గతనెల 31న నర్సాపూర్ నుంచి బయలుదేరి భువనగిరి స్వర్ణగిరి ఆలయాన్ని 11 మంది సభ్యులతో కలిసి దర్శించారు. అనంతరం ఘట్‌కేసర్‌కు చేరుకొని స్థానిక అరేబియా మండీలో ఉషారాణి, మహేశ్, అశోక్, చందు, మౌనిక, రేణుక భోజనం చేయగా మిగిలిన 5 మంది చిన్న పిల్లలు భోజనం చేయలేదు. అనంతరం నర్సాపూర్‌కు వెళ్లగా భోజనం చేసిన వారు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే వారు సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యం పొందారు. కూతురు, అల్లుడు ఇతర కుటుంబ సభ్యుల అస్వస్థతకు కారణమైన అరేబియా మండీ యాజమానులపై చర్యలు తీసుకోవాలని నర్సింహచారి పీఎస్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.